RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com | సంపుటి : 01 సంచిక : 231 గురువారం, సెప్టెంబర్ 03, 2026, పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

# దేవరకద్ర 416 ఎకరాల భూమి..

## 33 ఏళ్లకు ఏటా రూ.1 లీజు.. రాజ్‌నాథ్‌తో భేటీలో రేవంత్

**ఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. డిసెంబర్‌లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు రాజ్‌నాథ్‌ను ఆహ్వానించారు. ఈ సదస్సులో నిర్వహించే రక్షణ ఎక్స్‌పోను ప్రారంభించాలని కోరారు. దేవరకద్రలో డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఏటా రూ.1కే 416 ఎకరాల భూమిని కేటాయించినట్లు చెప్పారు. అదే సమయంలో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే 750 ఎకరాలు సేకరించామని.. మరో 750 ఎకరాలు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం తెలిపారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఓవైపు కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు చూసుకుంటూనే, మరోవైపు.. కేంద్రమంత్రులతో సమావేశం అవు తున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ



సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న రక్షణ ప్రాజెక్టుకు భూమి కేటాయింపు, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు, అలాగే హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026, రక్షణ ఎక్స్‌పో-2026పై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో చర్చించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరు కావాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో-2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరారు.రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సులతో పాటు ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, అత్యాధునిక భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశవ్యాప్తంగా రక్షణ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రక్షణ ఎక్స్‌పోను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించేందుకు కేంద్ర రక్షణశాఖ సహకారం అందించాలని కోరారు. ఎయిర్‌షోకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత చూడాలని విజ్ఞప్తి చేశారు.

## ఆ విమానాశ్రయాల పనులు

# వేగవంతం చేయండి

### : సీఎం రేవంత్‌రెడ్డి



**ఢిల్లీ, సెప్టెంబర్ 2 :** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో ఈరోజు (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని కోరారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవ ర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైనలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు.

## 22ఏ భూములపై అసెంబ్లీలో ఏం మాట్లాడతారో రండి..

# బీఆర్‌ఎస్‌కి పొంగులేటి సవాల్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2 :** 22 భూములపై అసెంబ్లీలో చర్చిద్దామని.. బీఆర్ఎస్ నేతలు సభలో ఏం మాట్లాడతారో మాట్లాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ చేశారు. 22 భూములను అడ్డుపెట్టుకుని దందాలు చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రతిపక్ష పాత్రను విస్మరించాయని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వెయ్యి రోజులు పూర్తి చేసుకుందని తెలిపారు. కేసీఆర్ హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్‌చాట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, పెట్టిన బకాయిలు తాము చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. యాస, భాషలతో ప్రజలను మభ్య పెట్టలేరని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ బకాయిలను తామే చెల్లించామని వెల్లడ ించారు. బీఆర్ఎస్ హయాంలో సర్పంచ్‌లకు పెట్టిన బకాయిలను కూడా తామే చెల్లించామని పేర్కొన్నారు.



'మా పాలనలోని వెయ్యి రోజుల్లో రూ.1.76లక్షల కోట్లను రైతులకు ఇచ్చాం. ఆనాడు వరి వేస్తే ఉరి అని కేసీఆర్ అన్నారు.. మేము వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చాం. ప్రజలను కావాలని మా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారు. ఉప ఎన్నికల్లో ఓడినా బీఆర్ఎస్‌కు జ్ఞానోదయం కాలేదు. లోక్‌సభ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చినా గులాబీ పార్టీకి జ్ఞనం రాలేదు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓడించాం. అయినా వారిలో మార్పు రాలేదు. ఆనాడు బతుకమ్మ చీరల్లో అవినీతికి పాల్పడ్డారు. రాహుల్ గాంధీని విమర్శస్తావా కేటీఆర్..?. సంస్కార హీనంగా మాట్లాడితే ప్రజలు క్షమించరు. అధికారంలోకి వస్తామని మీరు కలలు కంటూనే ఉండండి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మేము నిర్మిస్తున్నాం. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం. టీమ్స్‌పై బీఆర్ఎస్ నిస్సిగ్గుగా మాట్లాడుతోంది. నిరసన తెలిపేందుకు అవకాశం లేకుండా ధర్నాచౌక్ ఎత్తేసిన మీరా.. స్వేచ్ఛ గురించి మాట్లాడేది. కేటీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడారు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహించారు.'మీ 3,475 రోజుల పాలన కంటే, మా వెయ్యి రోజుల పాలనే బాగుందని ప్రజలు చెబుతున్నారు. మీరు పేదలకు ఇళ్లు ఇచ్చారా?, రేషన్ కార్డులు ఇచ్చారా?. కొత్తగా మరో మూడు లక్షల పెన్షన్లు ఇవ్వబోతున్నాం. ఖమ్మంలో పోడు భూముల సమస్య పరిష్కరిస్తానని కేసీఆర్ అన్నారు.

# రాజీనామా కోరలేదు..

## అధిష్ఠానం నిర్ణయం కోసం వేచి చూస్తున్నా: కొండా సురేఖ



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు (బుధవారం) ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు.బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు. కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు.

# తమిళనాడు సర్కారు సంచలన నిర్ణయం..

## తమిళనాడు సచివాలయం తరలింపు!



**తమిళనాడు:** తమిళనాడు ప్రభుత్వ పరిపాలనా కేంద్రమైన చారిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్ కోట నుంచి శాసనసభ, సచివాలయాన్ని బయటకు తరలిం చేందుకు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. స్థలం తక్కువగా ఉండడంతో... ఒకే ప్రాం గణంలో అన్ని వసతులు ఉండేలా నూతన సమీకృత సముదాయాన్ని నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లోనే రూల్ 110 కింద సీఎం విజయ్ ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనుండగా.. కొత్త భవనాల కోసం గిండి, నందంబాక్కమ్ సహా నాలుగు ప్రాంతాలను అధికారులు నిశితంగా పరిశీలి స్తున్నారు.తమిళనాడు సీఎం విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ష్ట్ర ప్రభుత్వ పరిపాలనా కేంద్రంగా, చట్టసభల వేదికగా దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న చారిత్రాత్మక 'ఫోర్ట్ సెయింట్ జార్జ్' కోట నుంచి శాసనసభ, సచివాలయాన్ని బయటకు తరలించి.. ఒకే చోట అన్ని సదుపాయాలు ఉండే నూతన సమీకృత కాంప్లెక్స్‌ను నిర్మించాలని ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ భావిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల వేదికగానే రూల్ 110 కింద ఎలాంటి చర్చ లేకుండా నేరుగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

## హైదరాబాద్ ట్రాఫిక్‌కు శాశ్వత

# పరిష్కారం దిశగా మరో కీలక అడుగు

### : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2 :** హైదరాబాద్ ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడిందని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రూ.620 కోట్లతో నిర్మించిన కీలక కారిడార్ ప్రారంభానికి సిద్ధమైందని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేపు నల్గొండ 'ఎక్స్' రోడ్స్--ఓవైసీ జంక్షన్ కారిడార్ ప్రారంభిస్న్?న్నట్లు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కారిడార్ ప్రారంభోత్సవం జరుగుతోందని చెప్పుకొచ్చారు.

నల్గొండ 'ఎక్స్' రోడ్స్--సైదాబాద్--ఐఎస్ సదన్--ఓవైసీ జంక్షన్ మధ్య ఈ కారిడార్ ఉందని మంత్రి పొన్నం తెలిపారు.



3.23 కిలోమీటర్ల పొడవున కాన్‌ఫ్లిక్ట్ ఫ్రీ కారిడార్ నిర్మాణం ఉంటుందని వివరించారు. 2.53 కిలోమీటర్ల ప్రధాన వయాడక్ట్.. 200 మీటర్ల అప్ ర్యాంప్ ఉంటుందని చెప్పారు. నల్గొండ ఎక్స్ రోడ్స్ నుంచి ఓవైసీ ఆస్పత్రి వరకు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. ప్రయాణ సమయం సుమారు 30 నిమిషాల వరకు ఆదా అవుతుందని వెల్లడించారు.

చంచల్‌గూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారమవుతాయని మంత్రి పొన్నం చెప్పారు. ఆయా వాహనాలు నిలిచిపోయే సమయం తగ్గడంతో ఇంధన వినియోగం తగ్గుతుందని వెల్లడించారు. వాయు కాలుష్యాన్ని తగ్గించడంలోనూ కారిడార్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. హైదరాబాద్‌ను ఆధునిక ట్రాఫిక్ వ్యవస్థ కలిగిన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఉద్ఘాటించారు. ఫ్లైఓవర్లు, వంతెనలు, కాన్‌ఫ్లిక్ట్ ఫ్రీ కారిడార్లకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలి పారు. హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నూతన కారిడార్ ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ట్రంప్ కు మధ్యంతర ఎన్నికల గండం..!

## ఇరాన్ వార్ గట్టెక్కేందుకు తాజా వ్యూహాలు..!



**అమెరికా:** ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇరాన్ పై ఇజ్రాయెల్ తో కలిసి అమెరికా ప్రారంభించిన యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. దీన్ని చాలా సులువుగా మొదలుపెట్టిన ట్రంప్.. ఎలా ముగించాలో తెలియక అవస్థలు పడుతున్నారు. అటు ఇరాన్ మాత్రం దృఢంగా బదులిస్తోంది. అదే సమ యంలో ఈ ఏడాది నవంబర్‌లో అమెరికాలో మధ్యంతర ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే అమెరికన్లు ఇరాన్ యుద్ధంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. దీంతో ఈ గండం నుంచి ఎలా బయటపడాలో తెలియక ట్రంప్ సతమతం అవుతున్నారు.ఎన్నికల తరుణంలో ఈ యుద్ధం మరింత తీవ్రతరం కాకుండా అడ్డుకోవాలని ట్రంప్ టీమ్ గట్టిగా ప్రయత్నిస్తోంది. ఇరాన్ వార్ వల్ల వల్ల ఓటర్లలో వస్తున్న వ్యతిరేకతను తగ్గించుకోవాలని, తద్వారా రాబోయే ఎన్నికల్లో నష్టపోకుండా చూసుకోవాలని ట్రంప్ యంత్రాంగం తీవ్రంగా శ్రమిస్తోంది. ఇరాన్‌తో జరుగుతున్న సుదీర్ఘ యుద్ధంపై అమెరికా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇటీవల నిర్వహించిన ఒక పోలింగ్ విశ్లేషణ ప్రకారం కేవలం 31 శాతం మంది అమెరికన్లు మాత్రమే ఈ యుద్ధాన్ని సమర్థిస్తుండగా, 63 శాతం పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. పెరిగిన పెట్రోలు ధరలు కూడా ఓటర్లలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సెనేట్, ప్రతినిధుల సభలో తమ స్వల్ప మెజారిటీని కాపాడుకోవాలని చూస్తున్న రిపబ్లికన్లకు ఈ వార్ పెద్ద సవాలుగా మారింది.

# పవన్ జన్మదిన వేళ ప్రధాని మోదీ ప్రత్యేకంగా

## చంద్రబాబు, లోకేష్ సహా..దేవుడిచ్చిన అన్న..!!

**అమరావతి:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదినం నేడు. పవన్ అభి మానులు.. జన సైనికులు పండుగ లా ఈ వేడుకలను సెలబ్రేట్ చేస్తున్నారు. ఈ రో జున జనసేన యువజన విభాగం రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభం కానుంది. ఇదే సమయంలో పవన్ కు ప్రధాని మోదీ సహా సీఎం చంద్రబాబు, పలువురు మం్ర తులు.. ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియాలో పవన్ బర్త్ డే విషెడ్ ట్రెండ్ అవుతున్నాయి.డిప్యూటీ సీఎం పవన్ జన్మదినం వేళ ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్టులో.." పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ప్రజల్లో ఎంతో గౌరవం కలిగిన ఆయన, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డిఎ యొక్క



సుపరిపాలన అజెం డాకు ఊతమివ్వడంలో ముందు వరుసలో ఉన్నారు. సమాజ సేవలో ఆయన దీర్ఘకాలం పాటు ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆకాం క్షిస్తున్నాను..." అంటూ పేర్కొన్నారు.ఇప్పుడు ఆ ట్వీట్ వైరల్ అవుతోంది. అదే విధంగా సీఎం చంద్రబాబు సైతం ట్వీట్ చేసారు. "మిత్రులు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారికి హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు. పవర్ స్టార్ గా అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా ఉండే పవన్ కల్యాణ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి స్తున్నాను. పం చాయతీ రాజ్ శాఖలో అనేక సంస్కరణలతో, అభివృద్ధి కార్య కమాలతో పెను మార్పులు తెస్తున్నారు.. అని పేర్కొన్నారు.దీనికి కొనసాగింపుగా.." గిరిజన ప్రజల కష్టాలు తీర్చేలా రోడ్ల నిర్మాణం నుంచి పచ్చదనం పెంపు వరకు ఆయన తీసుకుంటున్న చర్యలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయి. మార్పును ఆవిష్కరిస్తున్నాయి.

# ప్రారంభాలు ఘనం..
# పనులు శూన్యం

- ఏడాది క్రితం భూమిపూజ.. నేటికీ మోక్షం లేని రోడ్డు
- నాసిరకమైన కల్వర్టుల నిర్మాణాలు..
- కోట్లకు కోట్లు నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారో సమాధానం చెప్పాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బి.శ్రావణ్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 3 ( తెలంగాణ దైలి న్యూస్ ) :**
ఏడాది కిందట ఘనంగా శంకుస్థాపన చేసినా, నేటికీ రోడ్డు నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తామేదో అద్భుతాలు చేశామని సొంత డప్పు కొట్టుకోవడం, గొప్పలు చెప్పుకోవడం సరికాదని, ప్రజలే తమ అభిప్రాయాన్ని చెప్పేలా పాలన ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బి.శ్రావణ్ రెడ్డి హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా పరిగి నియోజక వర్గంలో అభివృద్ధి జాడ గాలికొదిలేశారని, కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారంటూ స్థానిక ఎమ్మెల్యే తీరుపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బి. శ్రావణ్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరిగి పట్టణంలోని బీజాపూర్ హైవే నుండి లక్నాపూర్ ప్రాజెక్టు వరకు అత్యంత కీలకమైన డబల్ రోడ్డును నిర్మిస్తామని చెప్పి సరిగ్గా ఏడాది క్రితం ఘనంగా భూమి పూజ చేశారని, కానీ ఇంత కాలం గడిచినా ఇప్పటివరకు కనీసం రోడ్డు పనులు మొదలు పెట్టకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన నిలదీశారు. రోడ్డు నిర్మాణం దేవుడెరుగు, అటువైపుగా వేసిన కల్వర్టులు కూడా అత్యంత నాసిరకంగా నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు వస్తున్నాయని, తానే కోట్లు తెస్తున్నానని అధికారులే చెబుతున్నారంటూ తరచూ గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే... మరి ఆ కోట్లాది రూపాయల నిధులను ఎక్కడ ఖర్చు చేస్తున్నారో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని శ్రావణ్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రజల సొమ్ముతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో పారదర్శకత ఉండాలని, నిధులు ఎక్కడ మళ్లాయో ప్రజలకు లెక్క చెప్పాల్సిన నైతిక బాధ్యత పాలకులపై ఉంటుందని ఆయన హితవు పలికారు. ?తాము ఏదో అద్భుతాలు సాధించామంటూ ఎవరికివారే డప్పు కొట్టుకోవడం, స్వయంగా ప్రచారం చేసుకోవడం వల్ల ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. తాము చేసిన పనులను నాయకులే ప్రచారం చేసుకోవడం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలే స్వయంగా 'ఫలానా ఎమ్మెల్యే పరిగి ప్రాంతంలో అద్భుతమైన పనులు చేశారు' అని మెచ్చుకునేలా పాలన ఉండాలని స్పష్టం చేశారు. కానీ ఇక్కడ మాత్రం క్షేత్రస్థాయిలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపో యినా, తానే అంతా చేశానంటూ గప్పాలు కొట్టుకోవడం తప్ప ఆచరణలో శూన్యమని విమర్శించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హయాంలో ప్లాన్ చేసి, ప్రారంభించి, పూర్తి చేసిన అభివృద్ధి పనులను సైతం ప్రస్తుత ఎమ్మెల్యే తన ఖాతాలో వేసుకుంటూ, వాటినే మళ్లీ ప్రారంభించుకుంటూ సంబరాలు చేసుకుంటున్నారని శ్రావణ్ రెడ్డి దుయ్యబట్టారు. సొంతంగా కొత్త పనులం చేయడం చేతకాక, గతంలో జరిగిన పనులకు రిబ్బన్లు కట్ చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన ప్రచార ఆర్భాటాలను పక్కన పెట్టి, నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని, నాసిరకమైన పనులపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను విస్మరిస్తే ప్రజా క్షేత్రంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు.

**- ముందస్తు అనుమతి తప్పనిసరి - జిల్లా ఎస్పీ డి.జానకి**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 3 ( తెలంగాణ దైలి న్యూస్ ) :**



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు కీలక హెచ్చరికలు చేశారు. సెక్షన్--30 అమల్లో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదు. పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడే కార్యక్రమాలకు కూడా అనుమతి తప్పనిసరి. నిబంధనలను ఉల్లంఘించి శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఎస్పీ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలు, సందేశాలను ప్రచారం చేసినా లేదా ఫార్వర్డ్ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ చట్టాన్ని గౌరవిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, ఏదైనా కార్యక్రమం నిర్వహించాలనుకునే వారు ముందుగా పోలీసు అధికారుల అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ కోరారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడిగా.. రాములు



**జిల్లేడు చౌదరిగుడా, సెప్టెంబర్ 3 ( తెలంగాణ దైలి న్యూస్ ) :**
తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ద్వారానే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందని, ఆ పార్టీ ద్వారానే వారికి రాజ్యాధి కారం లభిస్తుందని జిల్లేడు చౌదరిగుడా నూతన మండల అధ్యక్షుడు రాములు పేర్కొన్నారు. ?తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా చౌదరిగుడా మండలం, వీరన్నపేట్ గ్రామానికి చెందిన రాములును ఆ పార్టీ జిల్లేడు చౌదరిగుడా మండల అధ్యక్షులుగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న స్వయంగా రాములుకు నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాములు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాలలోనూ గ్రామ కమిటీలను పకడ్బందీగా ఎన్నుకోనున్నట్లు ఆయన తెలిపారు. ?ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల అరాచక పాలనపై తాండూరులో బీఆర్ఎస్ నిరసన

- వెయ్యి రోజుల పాలనలో.. ప్రజలకు చేసింది ఏమీ లేదు.
- సీఎం తీరుపై పైలట్ రోహిత్ రెడ్డి మండిపాటు






**తాండూరు, సెప్టెంబర్ 3 ( తెలంగాణ దైలి న్యూస్ ):**
కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తాండూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నేతృత్వంలో సాగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కదిలివచ్చి ప్రభుత్వ తీరుపై తమ నిరసన తెలిపారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా ప్రజలకు ఒరిగిందేమీ లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆకాశమే హద్దుగా హామీలను గుప్పించి, నేడు వాటిని అమలు చేయడంలో ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి జాడ లేకుండా పోయిందని, కేవలం కక్ష సాధింపు చర్యలు, అరాచక పాలనతో కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రభుత్వంపై 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో బీఆర్ఎస్ వినూత్న నిరసన

- హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందంటూ మండిపాటు
- వందలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- బీఆర్ఎస్ శ్రేణుల నినాదాలతో షాద్‌నగర్ చౌరస్తా మార్మోగింది.



**షాద్‌నగర్, సెప్టెంబర్ 3 ( తెలంగాణ దైలి న్యూస్ )**
: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ఆ పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ అధిష్ఠానం విడుదల చేసిన చార్జ్‌షీట్ మేరకు షాద్‌నగర్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాదిగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.షాద్‌నగర్ చౌరస్తా నుంచి రోడ్డు పొడవునా ఏర్పాటు చేసిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికల హామీల వైఫల్యాలను ఈ ఫ్లెక్సీ ద్వారా ప్రదర్శించారు. దీంతో చౌరస్తా ప్రాంతం అంతా గులాబీమయంగా మారింది. ?ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు వై. అంజయ్య యాదవ్, వై. రవీందర్ యాదవ్, వంకాయల నారాయణరెడ్డి, ఎం. సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను విస్మరించి, అవినీతి, అరాచక పాలన సాగిస్తోందని మండిపడ్డారు.

**- రైతు సంక్షేమం గాలికి..**

రుణమాఫీ, రైతుబంధు, సాగునీరు, యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంక్షేమం, అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ?ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ యాదవ్, ఈట గణేష్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో అంత మోసమే..

- హామీల అమలులో ప్రభుత్వం విఫలం..
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెతుకు ఆనంద్



**వికారాబాద్, సెప్టెంబర్ 3 ( తెలంగాణ దైలి న్యూస్ ) :**
వికారాబాద్ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమం నిర్వహించారు. న్యూ గంజ్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, ఊహల పల్లకిలో ఊపుతున్న రేవంత్ రెడ్డి మాటలన్నీ వట్టి మాటలేనని విమర్శించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు గడిచినా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించేందుకు కూడా అనుమతి ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు మోసం, నిరాశ, నిర్లక్ష్యమే మిగిలాయని ఆరోపించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తూ, ప్రజాస్వామ్య హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. కేవలం మోసాలు, వట్టి మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులపై అణచివేత ధోరణి అవలంబిస్తున్నారని, ప్రజాస్వామ్య హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2**



ములుగు జిల్లా పాలంపేటలో ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పాలంపేటకు చెందిన పిట్టల సాగర్ (24) గత కొన్ని రోజులుగా తల్లిదండ్రులు మృతి చెందడంతో ఆస్తిపాస్తులు, ఇల్లు లేకపోవడం, భవిష్యత్తు, వివాహం తదితర విషయాలపై ఆందోళన చెందుతూ బాధపడుతున్నాడు. ఈ క్రమంలో సెప్టెంబర్ 1న మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో తన అన్న రత్నాకర్‌కు ఫోన్ చేసి మాట్లాడి ఫోన్ కట్ చేశాడు. కొద్దిసేపటి తర్వాత షేరు మహేష్ రత్నాకర్‌కు ఫోన్ చేసి, ఎల్లమ్మతల్లి ఆలయం సమీపంలోని కాలవ వద్ద సాగర్ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని సమాచారం ఇచ్చాడు.
దీంతో రత్నాకర్‌తో పాటు గోపి, సాంబయ్య, నానమ్మ అయి లక్ష్మి తదితరులు అక్కడికి వెళ్లి చూడగా సాగర్ స్పృహలో లేకపోవడంతో పాటు నోటివెంట నురగ వస్తున్నట్లు గుర్తించారు. అతని పక్కన తంసప్ బాటిల్, పురుగుల మందు ప్యాకెట్ ఉన్నట్లు తెలిపారు. వెంటనే ఆటోలో ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, సెప్టెంబర్ 2న తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో సాగర్ మృతి చెందాడు. మృతుడి సోదరుడు పిట్టల రత్నాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

**చౌడాపూర్, సెప్టెంబర్ 3 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**




వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి, కన్మన్‌కల్వ, మరికల్ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చౌడాపూర్ మండల ఇన్‌చార్జి నాగని వెంకట్ రాములు, మండల అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య, కుల్కచర్ల మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మొగులయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఈ కమిటీలను ఎంపిక చేశారు. ?కొత్తపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా పెంటల నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా పెంటల వెంకటేష్, అధికార ప్రతినిధిగా పెంటల రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కన్మన్‌కల్వ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పండుగ నర్సింలు, ఉపాధ్యక్షులుగా గుంజలపాటి మొగులయ్య, అధికార ప్రతినిధిగా నడిమింటి వెంకటేష్‌లను ఎంపిక చేశారు. మరికల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా పుల్లగాల గణేష్, ఉపాధ్యక్షులుగా జోగు నర్సింలు, అధికార ప్రతినిధిగా డంగు యాదయ్యలతో పాటు మిగతా వారిని వివిధ పోస్టులలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ?ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జి నాగని వెంకట్ రాములు మాట్లాడుతూ.. మండలంలోని మిగతా గ్రామాల్లోనూ ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసి, గ్రామస్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సంఘం ఆశయాల సాధన, సామాజిక హక్కులు, సమాజ అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో ఐక్యంగా పనిచేయాలని, గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని నూతన సభ్యులకు పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పెంటల చెన్నయ్య, జోగు కృష్ణయ్య, మండల ప్రజాజ్యోతి రిపోర్టర్ జోగు శ్రీనివాస్, కుర్మయ్య, రామచందర్, విజయ్, నర్సింలు, మరికల్ నర్సింలు, గణేష్, యాదయ్య, పెద్దమనిషి రామయ్య, గ్రామ పెద్దలు బొక్కలో లింగం, చంద్రయ్య, మల్లెపోగు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను నాయకులు అభినందించారు.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్ జగన్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకురాలు ఎడ్ల కవిత సతీష్



దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకురాలు ఎడ్ల కవిత సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన ప్రజాసేవను, పేదలు మరియు సామాన్య ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పలు కార్యక్రమాలను స్మరించుకున్నారు. అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ఎడ్ల కవిత సతీష్ కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ అందించిన ప్రాధాన్యతను ఆమె గుర్తు చేసుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలు, ప్రజా సంక్షేమ దృక్పథం నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని ఎడ్ల కవిత సతీష్ అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేసిన మహానేతగా వైఎస్సార్‌కు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకోవడం సంతోషంగా ఉందని ఎడ్ల కవిత సతీష్ తెలిపారు. ఈ ఆత్మీయ భేటీలో పలు సామాజిక, రాజకీయ అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పులివెందులలో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు

# వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

**- జవహర్‌నగర్‌లో ఘనంగా 17వ వర్ధంతి కార్యక్రమం**

**మేడ్చల్--మల్కాజిగిరి : సెప్టెంబర్ 2**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు తోటకూర జంగయ్య యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని గుర్తుచేశారు. ముఖ్యంగా పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ వైఎస్ఆర్‌కు ఘన నివాళులర్పించారు.

# కొడంగల్‌లో హోరెత్తిన గులాబీ శ్రేణుల నిరసన ర్యాలీ

**- సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యాలపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం**

**కొడంగల్, సెప్టెంబర్ 3 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**




రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా, ఆ పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మరియు వైఫల్య పాలనను నిరసిస్తూ కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో గులాబీ దండు కదిలివచ్చింది. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత హామీలను ఎత్తిచూపుతూ ప్రత్యేకంగా రూపొందించిన ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సముదాయం నుండి ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ, ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ?ఈ సందర్భంగా నిరసన ర్యాలీని ఉద్దేశించి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలోనే ఇష్టానుసారంగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కేవలం అక్రమాలు మరియు లూటీ చేయడమే ధ్యేయంగా పాలన సాగుతోందని దుయ్యబట్టారు.

**- పట్టణ ప్రజల నుంచి భారీ మద్దతు..**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో వ్యక్తమవుతున్న ప్రజావ్యతిరేకతకు ఈ ర్యాలీ అద్దం పట్టింది. అడుగడుగునా పట్టణ ప్రజలు, యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి గులాబీ పార్టీ నిరసన ర్యాలీకి సంఘీభావం తెలిపారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సాగిన ఈ నిరసన ర్యాలీ కొడంగల్ గడ్డపై ఉత్కంఠను రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాతల కన్నీరే.. కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి నాంది.

- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ సమరభేరి...
- పరిగిలో 420 అడుగుల ఫ్లెక్సీతో హోరెత్తిన ఆందోళన
- అభివృద్ధిని గాలికొదిలేసిన స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం
- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, సెప్టెంబర్ 3 (తెలంగాణ డైలీ న్యూస్):**





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను, ఎన్నికల హామీల మోసాలను ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు పరిగి పట్టణంలో గులాబీ శ్రేణులు మహా నిరసన ప్రదర్శన నిర్వహించాయి. ఎన్నడూ లేని విధంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ కార్యక్రమంలో పరిగి ప్రాంతానికి చెందిన వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, కర్షకులు పెద్ద ఎత్తున కదిలివచ్చి తమ నిరసనను గళమెత్తి చాటారు. ?పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా నుండి ప్రారంభమైన ఈ భారీ నిరసన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కోలాహలంగా సాగింది. ఈ ర్యాలీలో రోడ్డు పొడవునా ఏర్పాటు చేసిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ఈ కార్యక్రమం మొత్తానికే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా ప్రజలకు ఒరిగిందేమి లేదంటూ, ఆ పార్టీ చేసిన మోసాలను, అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలను ఆ ఫ్లెక్సీపై కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. భారీ గులాబీ జెండాలు, ప్లకార్డులతో పరిగి చౌరస్తా ప్రాంతం అంతా గులాబీమయంగా మారిపోయింది. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నిరసన సభలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ప్రజాపాలన పూర్తిగా మాయమై, కేవలం అవినీతి, అరాచకాల పాలన రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించడానికి వందలాది హామీలు గుప్పించిన కాంగ్రెస్ నేతలు, నేడు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ పథకాలను నిలిపివేసి, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చ రించారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయ్యారని విమర్శించారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంపైనే కాకుండా, పరిగి నియోజకవర్గంలో అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే తీరుపై కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో పరిగి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో పదవ వంతు కూడా నేటి కాంగ్రెస్ పాలనలో జరగలేదని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేకి ప్రజల సమస్యల కంటే స్వార్థ రాజకీయాలే ముఖ్యమాయ్యాయని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో ఎక్కడా చూసినా రోడ్లు అధ్వాన్నంగా మారాయని, తాగు, సాగునీటి సౌకర్యాలు లేక ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమ ర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో స్థానిక నాయకత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. అభివృద్ధిని మరిచి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని, ప్రజల పక్షాన నిలబడి అధికార పార్టీ వైఫల్యాలను, స్థానిక ఎమ్మెల్యే చేతకానితనాన్ని గ్రామగ్రామాన ఎండగడతామని కొప్పుల మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం

- ఏ రికార్డు కావాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనట..
- డబ్బులు తీసుకుని రెండు నెలలైనా కాగితాలు ఇవ్వని వైనం
- తహశీల్దార్ ఆదేశాలనే బేఖాతర్ చేస్తున్న రికార్డ్ అసిస్టెంట్..
- రికార్డ్ అసిస్టెంట్ పై గతంలో కూడా ఇలాంటి ఆరోపణలు చాలానే ఉన్నాయి







**కుల్కచర్ల, సెప్టెంబర్ 2 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న.. రికార్డ్ అసిస్టెంట్ ఓల్డ్ డాక్యుమెంట్ కోసం పత్రాలు (డాక్యుమెంట్లు) ఇవ్వాలని తహసల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్‌ను ఆశ్రయించారు. పత్రాలు ఇస్తానని, అయితే "కొంచెం ఖర్చవు తుంది" అంటూ ఆయన బహిరంగంగానే లంచం డిమాండ్ చేశారు. డబ్బులు తీసుకుని రెండు నెలలు గడుస్తున్నా సదరు ఉద్యోగి ఇప్పటికీ డాక్యుమెంట్లు ఇవ్వలేదు. బాధితులు కార్యాలయానికి వెళ్లి అడిగితే వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు వాపోతున్నారు.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో ఓ రికార్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాత రికార్డులు ఏవి కావాల న్నా బాధితులు ఎంతో కొంత పైకం చెల్లించాల్సిం దేనంటూ ఆయన నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. తను అడిగినంత ముట్టజెప్పినప్పటికీ, సకాలంలో రికార్డులు ఇవ్వకపోగా.. బాధితులపైనే ఎదురు బెదిరింపులకు పాల్పడుతుండడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**- ఘటనకు సంబంధించిన వివరాలు...**

కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచర్ల గ్రామానికి చెందిన కొందరు బాధితులు.. తమ తాత పేరుపై ఉన్న భూమి ఇతరుల పేరున ఎలా మారిందనే విషయమై రికార్డులను పరిశీలించాలని కోరారు. దీనికి సంబంధించిన కాగితాలు ఇవ్వాలని కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్‌ను ఆశ్రయించగా.. ఆయన పత్రాలు ఇస్తానని, అయితే "కొంచెం ఖర్చవుతుంది" అంటూ బహిరంగంగానే లంచం డిమాండ్ చేశారు. రూ. 5,000 ఇస్తే తీసిస్తానని చెప్పడంతో.. బాధితులు కొంత నగదును ముందస్తుగా ఇచ్చి, మిగతా డబ్బులు పత్రాలు చేతికి అందిన తర్వాత ఇస్తామని చెప్పారు.అయితే, డబ్బులు తీసుకుని రెండు నెలలు గడుస్తున్నా సదరు ఉద్యోగి ఇప్పటికీ డాక్యుమెంట్లు ఇవ్వలేదు సరికదా, బాధితులు కార్యాలయానికి వెళ్లి అడిగితే వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- తహసిల్దార్ ఆదేశాల బేఖాతర్..**

ఈ విషయమై బాధితులు నేరుగా తహసిల్దార్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. స్పందించిన తహసిల్దార్.. వెంటనే సదరు రికార్డ్ అసిస్టెంట్‌ను పిలిచి బాధితులకు కావాల్సిన డాక్యుమెంట్లు అందజేయాలని ఆదేశించారు. అయినప్పటికీ, ఆ రికార్డ్ అసిస్టెంట్ తహసిల్దార్ ఆదేశాలను సైతం లెక్కచేయ కుండా బేఖాతర్ చేస్తూ.. బాధితులకు పత్రాలు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారంటూ బాధితులు మండిపడుతున్నారు.

**- బలపడుతున్న అవినీతి ఆరోపణలు..**

కేవలం ఈ బాధితులు మాత్రమే కాకుండా, కార్యాలయానికి వచ్చే ఎంతో మంది సాధారణ ప్రజల నుండి ఆ రికార్డ్ అసిస్టెంట్ ఇదే విధంగా డబ్బులు వసూలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి.. బాధితులను వేధిస్తున్న సదరు రికార్డ్ అసిస్టెంట్‌పై సమగ్ర విచారణ జరిపి, శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

**- ఆర్ఎస్ఆర్ భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ అడిగితే ఇదే పరిస్థితి**

అదే గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 397, 398 లలో ఉన్న 24 గుంటల భూమి 2021 వరకు 'ఆర్ఎస్ఆర్' లో బాధితుల పేరిటే ఉంది. అయితే ఆ తర్వాత ఆ భూమి రికార్డులు ఇతరుల పేరు పైకి ఎలా మారాయో తెలపాలని, దానికి సంబంధించిన పత్రాలు ఇవ్వాలని కోరుతూ బాధితులు నెల రోజుల పాటు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కానీ, బాధితులు ఎన్నిసార్లు అడిగినా అక్కడి రికార్డ్ అసిస్టెంట్ అధికారులు మాత్రం ఎటువంటి స్పష్టత ఇవ్వకుండా, పొంతన లేని సమాధానాలు చెబుతూ వారిని తీవ్ర ఇబ్బందికి గురిచేశారు. రికార్డుల్లో స్పష్టంగా ఉండాల్సిన వివరాలపై అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తుండటంతో, తమ భూమి ఎవరికి మళ్లించారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నత అధికారులు స్పందించి, అసలు ఆ సర్వే నెంబర్లలో భూమి ఎలా మారిందనే దానిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ములుగు గడ్డపై బిఆర్ఎస్ సమరభేరి ర్యాలీ విజయవంతం

## ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ములుగు గడ్డపై సమరభేరి ర్యాలీని విజయవంత చేసినందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలుబుధవారం ములుగు గడ్డపై వెయ్యి రోజుల పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ 420 హామీలు ఆరు గ్యారెంటీలపై పెద్ద ఎత్తున కదలి వచ్చిన నా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో గద్దెనెక్కిన మరింత ఉవ్వెత్తున ఉద్యమాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి ములుగు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఇదే స్ఫూర్తితో మరొక 6 రోజులు ఉద్యమాలను కొనసాగించాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు ఈ ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ర్యాలీ కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారులకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు....

# జాతీయ స్మారక కట్టడం గా గొల్లల గుడి

## ములుగు జిల్లా పాలంపేటలోని 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) అధికారిక పత్రికా ప్రకటన





తెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నం.ఎస్.ఒ.4802(ఇ) 'గెజిట్ ఆఫ్ ఇండియా' (ప్రత్యేక సంచిక) పార్ట్– ××లోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (ఐఐ) కింద ప్రచురితమైంది. "ప్రాచీన కట్టడాలు–పురావస్తు ప్రదేశాలు–అవశేషాల చట్టం–1958" (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉప–సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు 'ఏఎస్ఐ' ఈ ప్రకటన జారీ చేసింది.ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం 'కాకతీయ రుద్రేశ్వర' (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ 'గొల్లల గుడి' ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన 'త్రికూటాలయం'గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, 'సునిశిత రంధ్రాల వల' పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది.ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది.

# రాఘవపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..



**పరిగి,సెప్టెంబర్ 3 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ప్రవంతి రామ్ చందర్ గారు గ్రామస్తులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రవంతి రామ్ చందర్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.."ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి సకాలంలో అందాలనేదే మా ప్రధాన లక్ష్యం. పాత రేషన్ కార్డుల స్థానంలో పారదర్శకతతో కూడిన ఈ ఆధునిక స్మార్ట్ రేషన్ కార్డులు రావడంతో లబ్ధిదారులకు మరింత సౌలభ్యం కలుగుతుంది. రేషన్ సరుకుల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ సాయం నేరుగా అందేలా మా గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుంది. గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మేము ఎప్పుడూ ముందుంటాము. గ్రామస్తులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. ?అని ఆమె పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. లబ్ధిదారులు తమ నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ చేతుల మీదుగా అందుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనం కోసం జననాయకుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02)**
ములుగు గడ్డపైబిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయ టమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాకుల మర్రి లక్ష్మణ్ బాబు బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ నేనున్నానని ధైర్యాన్ని కల్పిస్తూ ముందుకు సాగే మహా నాయకుడే కాకులమర్రి లక్ష్మణ్ బాబు



# ‘తుమ్మిడిహెట్టి’ నిర్మాణానికి సహకరించండి - మహారాష్ట్రను కోరిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్ :**తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సహ కరించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్రం కోరి ంది. 152 మీటర్ల ఎత్తుతో ఆన కట్ట నిర్మాణం వల్ల ముంపు పెద్దగా పెరిగేది ఉండదని తెలివి ంది. దీని ద్వారా గ్రావిటీ ద్వారా కరవు పీడిత ప్రాంతానికి నీళ్లు వస్తాయని వివరించింది. అయితే ముంపుపై పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని మహారాష్ట్ర కోరడంతో 15 రోజుల తర్వాత భేటీ నిర్వహించాలని సీడబ్ల్యూసీ నిర్ణ యించింది.2 రాష్ట్రాల భేటీని నిర్వహించిన సీడబ్ల్యూసీ : ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణంపై దిల్లీలో కేంద్ర జలసం ఘం ఛైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన తెలంగాణ, మహారాష్ట్ర అధికారులు సమావేశమ య్యారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి చొరవ చూపాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖ రాయడంతో రెండు రాష్ట్రాల భేటీని సీడబ్ల్యూసీ నిర్వహించింది. ఈ సమావేశంలో అధికారులు పలు అంశాలపై చర్చించారు.మహారాష్ట్ర సహకారాన్ని కోరిన తెలంగాణ : ప్రాణహిత నదిపై 152 మీటర్ల వద్ద తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మించుకునేందుకు సహకరించాలంటూ మహారాష్ట్రను రాష్ట్రం కోరింది. గ్రావిటీ ద్వారా కరవు పీడిత ప్రాంతాలకు నీటిని తరలించుకునే వెసులుబాటు ఉంటుందని సూచించింది. గతంలో 148 మీటర్ల వద్ద చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని, ఈ రెండు స్థాయిలోన్లూ ముంపు ప్రాంతంలో పెద్దగా వ్యత్యాసం లేదని ఆ రాష్ట్రానికి విన్నవించింది. ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ఎత్తిపోతల పథకానికి నీటిని తీసుకునే ప్రాంతం తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం, ఎత్తు, ముంపు అంశాలపై తెలంగాణ ప్రజెంటేషన్ ద్వారా వివరించింది. బీఆర్?ఎస్ ప్రభుత్వ హయాంలో 148 మీటర్ల వద్ద చేసుకున్న ఒప్పందానికి 152 మీటర్ల వద్ద చేపట్టినా వెనుక జలాల ప్రభావంలో పెద్దగా మార్పు ఉండదని రాష్ట్ర అధికారులు తెలిపారు.15 రోజుల అనంతరం మరోసారి సమావేశం : 2,500 ఎకరాల వరకు ముంపు ఉన్నా చాప్రాల అభయారణ్యానికి ముప్పేమీ లేదని అధికారులు వివరించారు. పుణెలోని సెంట్రల్ వాటర్, పవర్ రీసెర్చ్ స్టేషన్, ఆర్వీ అసోసియేట్స్ చేపట్టిన సర్వే, అధ్యయనాలు ఈ విషయాలను చాటుతున్నాయని తెలంగాణ పేర్కొంది. దీనిపై రాష్ట్రంలో నెలకొనే ముంపుపై నివేదికల వివరాలు అందజేయాలని కోరారు.ముంపు స్థాయి వివరాలు, సీడబ్ల్యూసీ నివేదికలివ్వాలన్నా రు. రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించి దానిపై చర్చించాల్సి ఉంటుందన్నారు. 15 రోజుల్లో నివేదికలన్నీ అందజేస్తామని తెలంగాణ జవాబిచ్చింది. దీంతో పక్షం రోజుల అనంతరం మరోమారు సమావేశం నిర్వహిస్తామని సీడబ్ల్యూసీ రెండు రాష్ట్రాలకు తెలియజేసింది.

## ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే చర్చకు రండి.. కేటీఆర్, హరీశ్‌కు మంత్రి అడ్లూరి సవాల్



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. (బుధవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్ధాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. ‘మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు’ అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014-18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. ‘మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రండి’ అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

## కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించను



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన కొందరు కాంగ్రెస్‌ను కబ్జా చేసి అధికారం చెలాయించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను తాను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు.తెలంగాణలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి లక్షలాది మంది అభిమానులు ఉన్నారని రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు. తాము వైఎస్సార్ నిజమైన శిష్యులమని పేర్కొన్నారు. వైఎస్సార్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంతకాలం ఆయన ఆశయాల సాధన కోసం పనిచేస్తానని, వైఎస్సార్‌ను ఎప్పటికీ మరచిపోబోనని అన్నారు. ఎంతమంది కుట్రలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా తాను భయపడేది లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌ను నమ్ముకున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూస్తానని రాజగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్దఎత్తున ‘సీఎం.. సీఎం’ అంటూ నినాదాలు చేశారు. దీనిపై స్పందించిన రాజ్‌గో పాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ‘నన్ను సీఎం.. సీఎం’ అని పిలుస్తున్నారు. ఆ సమయం గనక వస్తే దాన్ని బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు’ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకొచ్చి ‘రాజన్న రాజ్యం’ కొనసాగిస్తామని రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# భూ భారతి రిజిస్ట్రేషన్లకు మోక్షం ఎన్నడు?




**హనుమకొండ:** స్లాట్ బుక్ చేసుకున్నాం.. సర్కారుకు చెల్లించాల్సిన చలాన్ల డబ్బులు ముందే కట్టాం.. అయినా రోజుల తరబడి తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాలా? అని రైతులు, భూ కొనుగోలుదారు లు అధికారులను నిలదీస్తున్నారు. హనుమ కొండ జిల్లాలోని ఆరు మండలాల్లో వేలేరు, పరకాల, కమలాపూర్, దామెర, ఐనవోలు, కాజీపేటలో భూ భారతి రిజిస్ట్రేషన్ల నిలిపివేత వెనుక కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్ నాగరాజు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలే కారణమన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగం, ఉపాధి కోసం వెళ్లిన వారు పనులను వదులుకొని వారం రోజులుగా రిజిస్ట్రేషన్ కోసం జిల్లాలో ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 25 నుంచి 31 తేదీ సోమవారం వరకు పూర్తిగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదేమి అలసత్వం?పాత ఆపరేటర్లను విధుల నుంచి తొలగించిన అధికారులు, పోర్టల్‌లో వారి లాగిన్ ఐడీలను డిసేబుల్ చేయడంలో ఎందుకు ఆసల్యం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొత్త సిబ్బందికి ప్రత్యేక లాగిన్ ఐడీలు ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకని మండిపడుతున్నారు. పర్యవేక్షణ లోపంతో సాంకేతిక చిక్కులు తలెత్తుతుంటే ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల మార్పిడి, కుటుంబ హక్కుల బదిలీ, వారసత్వ నమోదు, గిఫ్ట్ డాక్యుమెంట్లు, సేల్ డీడ్స్ వంటి అత్యవసర రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో వందలాది మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసుల చుట్టూ తిరిగే రైతుల ఆవేదన అధికారులకు పట్టదం లేదా.. అని ప్రశ్నిస్తున్నారు.భూ భారతి ఆపరే టర్ల కొనసాగింపులో సీనియారిటీ ప్రకారం మొదటి ఏడుగురు ఆపరేటర్లే విధులు నిర్వహి ంచాల్సి ఉందని డి-సెక్షన్ సూపరింటెండెంట్ నాగరాజు స్పష్టం చేశారు. అయితే ఆచరణలోకి వచ్చేసరికి సీనియారిటీ నిబంధనలను విస్మరించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సీనియారిటీ జాబితాలో 11వ స్థానంలో ఉన్న ఒక ఆపరేటర్‌ను నిబంధనలకు విరుద్ధంగా 7వ స్థానంలోకి చేర్చి విధుల్లోకి తీసుకున్నట్లు పలువురు ఆపరేటర్లు ఆరోపిస్తున్నారు.11వ స్థానంలో ఉన్న వ్యక్తికి లబ్ధి చేకూర్చే క్రమంలో అతడి కంటే సీనియర్ అయిన వేలేరు తహసీల్దార్ కార్యాలయం భూ భారతి ఆపరేటర్‌ను అన్యాయంగా తొలగించే కుట్ర చేశారని ఆరోపిస్తున్నారు. సీనియారిటీ ఉన్న ఆపరేటర్‌ను పక్కనబెట్టి, వెనుక ఉన్న వ్యక్తిని ముందుకు తీసుకురావడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. అడ్మినిస్ట్రేటివ్ పొరపాట్లు, అధికారుల సమన్వయ లోపంతో నెలకొన్న సమస్యను తక్షణమే పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు.

# హిట్ అండ్ రన్ కేసు - ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయి కుమారుడు సందీప్ అరెస్ట్



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని ఖాజాగూడలో కార్లు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటనలో ప్రమాదానికి కారణమైన నిందితుడిని రాయదుర్గం పోలీసులు గుర్తించారు. హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రముఖ సినీ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కుమారుడు సందీప్‌ను అరెస్టు చేశారు. మృతి చెందిన వ్యక్తిని సైతం గుర్తించారు. రాయదుర్గం సీఐ భూపతి తెలిపిన కథనం ప్రకారం,మృతుడు బిహార్‌కు చెందిన నందకిశోర్(31) అని గుర్తించారు. నందకిశోర్ రాయదుర్గంలోని ఓ హోటల్‌లో కిచెన్‌లో హెల్పర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి తన స్నేహితుడిని కలిసి, తెల్లవారుజామున రోడ్డుపై నడిచి వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. దీంతో జైద్ షా అనే ఓ డ్రైవర్, మరో వ్యక్తి అతడిని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా రెండు కార్లు వేగంగా వచ్చి ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయాయి. దీంతో నందకిశోర్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.సీసీ కెమెరాలు జల్లెడ పట్టి : స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఖాజాగూడ నుంచి నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు ఉన్న పలు సీసీటీవీ కెమెరాలను జల్లెడ పట్టారు. సందీప్ నడుపుతున్న కారు ఢీకొనడంతోనే నందకిశోర్ మృతి చెందినట్లు నిర్ధారించారు. నిందితుడిని మంగళవారం అరెస్టు చేశారు. మరో కారు నడిపిన శౌర్య అనే యువకుడిని కూడా అదుపు లోకి తీసుకున్నారు. వీరిద్దరూ స్నేహితు లు కావడం గమనార్హం. వెంటాడిన మృత్యువు : నందకిశోర్‌ను మృత్యువు వెంటాడింది. ఒక ప్రమాదంలో గాయాలతో బయటపడగా, అంతలోనే మరో రెండు కార్లు వరుసగా ఢీకొట్టడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఖాజాగూడ తౌటోనికుంట వద్ద సోమవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో నందకిశోర్ (31) రోడ్డు దాటుతున్నాడు. నానక్‌రాంగూడ ఓఆర్ఆర్ వైపు నుంచి ఖాజాగూడ వైపు వెళ్తున్న ఇన్నోవా క్రిస్టా వాహనం అతడిని ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడు స్వల్పంగా గాయపడ్డాడు. వెంటనే ఇన్నోవా డ్రైవర్ జైద్ షా కద్రి (21), అటుగా వెళ్తున్న మరో క్యాబ్ డ్రైవర్ కలిసి నందకిశోర్?ను పైకి లేపి ట్రీట్?మెంట్ కోసం ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. నడిచే స్థితిలో ఉన్న అతడిని పట్టుకుని రోడ్డు దాటించేందుకు వెళుతున్న సమయంలో ఖాజాగూడ వైపు నుంచి నానక్‌రాంగూడ ఓఆర్ఆర్ వైపు వేగంగా వెళ్తున్న రెండు కార్లు వారిని ఒకదాని తర్వాత మరోటి బలంగా ఢీకొట్టాయి. ఈ ఘటనలో క్షతగాత్రుడు (నందకిశోర్) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదానికి కారణమైన రెండు కార్లు ఆపకుండా వెళ్లిపోవడంతో పోలీసులు సీసీ కెమెరాలను జల్లెడ పట్టి నిందితులను అరెస్ట్ చేశారు.

## భోధన్ నుంచి కవిత పోటీ చేయాలనుకుంటే స్వాగతిస్తానన్న షకీల్ అహ్మద్




**నిజామాబాద్ జిల్లా :** రాజకీయాల్లో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత బోధన్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తే ఆమెను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తూ ఘన స్వాగతం పలుకుతానని ఆయన స్పష్టం చేశారు. కవిత భర్త అనిల్ స్వగ్రామం ‘పొత్తంగల్’ బోధన్ నియోజకవర్గం పరిధిలోనే ఉందని, ఆ రకంగా బోధన్ నియోజకవర్గానికి ఆమె సొంత అత్తగారి ఊరు, కోడలిగా పోటీ చేయడానికి పూర్తి హక్కు, అర్హత ఉన్నాయని పేర్కొన్నారు.ఇటీవల కవిత బహిరంగంగా కన్నీళ్లు పెట్టుకున్న ఘటనపై షకీల్ స్పందిస్తూ... ఆ దృశ్యం చూసి తనకు తీవ్ర బాధ కలిగిందని, అది ఆమె వ్యక్తిగత వేదన కావచ్చునని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కవిత కుటుంబంలో అంతర్గతంగా ఏం జరిగిందనే దానిపై తనకు ఎలాంటి సమాచారం లేదని వ్యాఖ్యానించారుసొంత నియోజకవర్గాన్ని వేరొకరికి ఆఫర్ చేస్తూ షకీల్ చేసిన ఈ ప్రకటనతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై కొత్త చర్చ మొదలైంది. ఆయన బీఆర్ఎస్‌ను వీడి కొత్త రాజకీయ దారి వెతుక్కుంటారా లేక పార్టీ మారనున్నారా అనే ఊహాగానాలు నిజామాబాద్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## స్మార్ట్ రేషన్ కార్డుల కోసం జనం పరేషాన్




**కరీంనగర్ టౌన్:** స్మార్ట్ రేషన్‌కార్డుల్లోని తప్పులను చూసి జనం తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో 3,21,740 మందికి స్మార్ట్‌రేషన్‌కార్డులను పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతోంది. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో కార్డుల పంపిణీ ప్రక్రియ చిన్నచిన్న ఇబ్బందులతో సాగుతుంటే, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. నగరంలోని 66 డివిజన్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగంలోని జవాన్లకు అప్పగించి రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకున్నారు.పాత రేషన్‌కార్డుల మాదిరిగా కుటుంబ యజమానురాలి పేరుతోపాటు ఇంటి నంబరు, కాలనీ పేరు, షాపు నెంబరుతో కార్డులు తయారుచేస్తే బాగుండేదని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. ఈసారి మూడు నెలల కోటా బియ్యం మొత్తం పంపిణీ చేశారని, మూడు నెలల తర్వాత కొత్త కార్డు ఉంటేనే బియ్యం ఇస్తారా లేదా, ఒక వేళ కార్డు ఇవ్వకుంటే తమ పరిస్థితి ఏమిటని లబ్ధిదారులు ఆందోళన చెందుతు న్నారు. ఇప్పటి వరకు నగరంలోని కొన్ని డివిజన్లలోనే స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ జరుగుతోంది.కొన్ని చోట్ల అసలు ఎప్పుడు, ఎవరు, ఎక్కడ పంపిణీ చేస్తారో, వార్డు కార్యాలయాల్లో ఇస్తారో, ఇంటింటికి తెచ్చి ఇస్తారో తెలియక ప్రజలు అయోమ యానికి గురవుతున్నారు. కొందరు కార్పొ రేటర్లు వారి సమీప డివిజన్లలోని జవాన్లందరిని పిలి పించి దుకాణాల వారీగా విభజించి పంపిణీ చేస్తు న్నారు. కొన్ని చోట్ల అసలు కార్పొరేటర్లు పట్టించు కోకుండా జవాన్ల వద్దకు వెళ్లాలని చెబు తుండడంతో రేషన్‌కార్డుల పంపిణీ గందరగోళంగా మారింది.

# వ్యవస్థలన్నింటినీ రేవంత్ రెడ్డి కుప్పకూల్చారు




కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా రాష్ట్రాన్ని ఇస్తే.. రేవంత్ రెడ్డి వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చారని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి మాజీ మంత్రి, శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో ‘ఛార్జ్ షీట్’ను విడుదల చేశారు. పదేళ్ల పాటు కేసీఆర్ ఎంతో కష్టపడి దేశానికే తలమానికంగా తీర్చిదిద్దిన తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా కుప్పకూలుస్తోందని, ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడి ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాటాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆధ్వర్యంలో ఈరోజు కాంగ్రెస్ వైఫల్యాలపై ‘ఛార్జ్ షీట్’ విడుదల చేశామని తెలిపారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో జరిగిన అరాచకాలు, వ్యవస్థల నిర్వీర్యం, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ ఘోర వైఫల్యాలను ఎండగడుతూ ఈ ఛార్జ్ షీట్‌ను ప్రజల ముందు ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో బాండు పేపర్లు రాసిచ్చి, వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మబలికిన కాంగ్రెస్.. వెయ్యి రోజులు గడుస్తున్నా ఆ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ఒక కొత్త రాష్ట్రాన్ని తన అపార అనుభవంతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎంతో కష్టపడి అద్భుతంగా నిర్మించారని తెలిపారు. అనేక కార్యక్రమాలతో దేశం నేర్చుకునే విధంగా తొమ్మిదిన్నర ఏళ్లు గొప్ప పాలనను అందించారన్నారు. అది తాగునీటి రంగం కావచ్చు, సాగునీటి రంగం కావచ్చు.. ఏ రంగం చూసినా తెలంగాణను దేశానికే ఆదర్శంగా, తలమానికంగా కేసీఆర్ తయారు చేశారని అన్నారు. వ్యవసాయంలో అత్యధిక వరి ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రగామిగా నిలిపారని కొనియాడారు.కానీ, రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అద్భుతమైన వ్యవస్థలన్నీ ఒక్కొక్కటిగా కుప్పకూలిపోతున్నాయని హరీశ్‌రావు అన్నారు. విద్యా వ్యవస్థ, వైద్య వ్యవస్థ, విద్యుత్, తాగునీరు, శాంతిభద్రతలు.. ఇలా ప్రతీ వ్యవస్థా కుప్పకూలిందని తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఉంటే.. ఈరోజు రేవంత్ రెడ్డి పాలనలో కరెంట్ కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దయనీయ పరిస్థితి చూస్తున్నామని అన్నారు.దేశంలోనే అగ్రగామిగా నిలిచిన వైద్య రంగం.. నేడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం మందులు కూడా దొరకని దీన స్థితికి దిగజారిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి లాగా రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పజెబితే.. దాన్ని మరింత అద్భుతంగా ముందుకు తీసుకెళ్లాల్సింది పోయి, పూర్తిగా నాశనం చేసి కుప్పకూల్చారని అన్నారు. పురోగమనం వైపు వేగంగా ప్రయాణం చేయాల్సిన రాష్ట్రం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనంతో తిరోగమనం వైపు పయనిస్తోందని అన్నారు.

# పవర్ స్టార్ నుంచి పవర్‌లోకి- రాజకీయాలతో పాటు సినిమాలు! పవన్ కల్యాణ్ ప్రయాణం సాగిందిలా



**అమరావతి:** పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 2తో 55వ పుట్టినరోజు జరుపుకొంటున్నారు. 1996లో హీరోగా మొదలైన జర్నీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం బాధ్యతల వరకు వచ్చింది. మధ్యలో సినిమాల్లో భారీ విజయాలు దక్కాయి. ఇక కొన్ని సంవత్సరాలు సరైన ఫలితం కోసం కూడా ఎదురుచూడాల్సి వచ్చింది. రాజకీయా ల్లోనూ మొదటి ఎన్నికలు ఓటమిని చూపిం చాయి. అయినా రెండు రంగాల్లోనూ నమ్మకం తోనే కొనసాగారు. ప్రస్తుతం ప్రభుత్వ బాధ్య తల్లో కొనసాగుతూనే సినిమాలు కూడా చేసేలా ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ పుట్టినరోజు సంద ర్భంగా దేశంలోని ప్రముఖ రాజకీయ నాయ కులు, సినీ తారలు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.తొలిప్రేమతో మారిన లెక్కఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'తో పవన్ కళ్యాణ్ హీరోగా పరిచయమయ్యారు. ఆ తర్వాత గోకులంలో సీత, సుస్వాగతం సినిమాలతో వరుసగా ప్రేక్షకుల ముందుకొచ్చారు. 1998లో వచ్చిన తొలిప్రేమ కెరీర్‌లో పెద్ద యూ టర్న్ తీసుకొచ్చింది. కరుణాకరన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆ ఏడాది ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ అవార్డు అందుకుంది. నంది అవార్డుల్లో కూడా ఉత్తమ చిత్రంగా నిలవడంతో పాటు మొత్తం ఆరు అవార్డులు దక్కాయి. ఆ ప్రేమకథలో పవన్ పాత్ర, కామెడీ టైమింగ్, యూత్‌కు దగ్గరగా ఉన్న క్యారెక్టర్ బాగా క్లిక్ అయ్యింది. అదే ఒక ఫాలోయింగ్ తీసుకొచ్చిం ది. చిరంజీవి తమ్ముడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన పవన్‌కు మొదట తనకంటూ వేరే గుర్తింపు ఇచ్చింది మాత్రం 'తొలిప్రేమ' సినిమానే. తమ్ముడు నుంచి ఖుషి వరకు1999లో తమ్ముడు, 2000లో బద్రి, 2001లో ఖుషి వరుసగా రిలీజ్ అయ్యాయి. మూడు సినిమాల్లోనూ పవన్ పాత్ర, సినిమా ట్రీట్‌మెంట్ ఒకేలా ఉండదు. 'తమ్ముడు'లో మార్షల్ ఆర్ట్స్ నేపథ్యం, బద్రిలో పూరి జగన్నాథ్ స్టైల్ హీరో క్యారెక్టర్, ఖుషిలో ప్రేమకథతో పాటు వచ్చిన కామెడీ యూత్‌కు మరింత దగ్గర చేశాయి. పవన్ హెయిర్ స్టైల్, డ్రెస్సింగ్, మాట్లాడే విధానం, కొన్ని మేనరిజమ్స్‌ను అప్పటి యువత ఫాలో అయ్యేది. ముఖ్యంగా 'ఖుషి' తర్వాత పవన్ టాప్ హీరోల్లో ఒకరిగా మారారు. అభిమానులు 'పవర్ స్టార్' అని పిలవడం కూడా ఈ దశలో మరింత పెరిగింది. యాక్షన్ సీన్స్‌లో తనకు తెలిసిన మార్షల్ ఆర్ట్స్‌ను ఉపయోగించడం, హీరో క్యారెక్టర్‌లో తనదైన మేనరిజమ్స్ పెట్టడం అప్పటి పవన్ సినిమాల్లో ఎక్కువగా కనిపించేది. ముఖ్యంగా తమ్ముడు సినిమాలో చేతుల మీద నుంచి కార్లను పోనివ్వడం రియల్ స్టంట్. జనసేన 137 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి ఒక్క సీటు మాత్రమే గెలిచింది. 18 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసినా ఒక్కటి కూడా దక్కలేదు. ఆ ఫలితం తర్వాత కూడా పార్టీని కొనసాగించిన పవన్ రైతుల సమస్యలు, రోడ్లు, ప్రభుత్వ విధానాలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. 2024 ఎన్నికలకు వచ్చేసరికి మాత్రం ఆయన రాజకీయ ప్రయాణం మరో మలుపు తీసుకుంది.21కి 21- పిఠాపురం ఎమ్మెల్యే నుంచి డిప్యూటీ సీఎం 2024 ఎన్నికల్లో జనసేన టీడీపీ, బీజేపీతో కలిసి పోటీ చేసింది. ఆ పార్టీకి 21 అసెంబ్లీ స్థానాలు కేటాయించగా అన్ని 21 చోట్లా గెలిచింది. పోటీ చేసిన రెండు లోక్‌సభ స్థానాలు కూడా జనసేన ఖాతాలోకే వెళ్లాయి. దీంతో 21 మంది ఎమ్మెల్యేలతో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. పవన్ పిఠాపురం నుంచి వేలకుపైగా మెజారిటీతో గెలిచారు. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు తీసుకున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు ఆయనకు కేటాయించారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు.. బీజేపీ అధిష్ఠానం కీలక బాధ్యతలు

**అమరావతి, సెప్టెంబర్ 2:**



వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా మంత్రి సత్యకుమార్‌ను నియమిం చింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు బీజేపీ, ఎన్డీయే ప్రభు త్వాల ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రజాసే వ, దేశాభివృద్ధి, 'వికసిత్ భారత్--2047' సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈ అభియాన్‌లో పలు కార్యక్రమాలను రూపొందించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ నిర్వహించనున్నారు. అభియాన్‌లో భాగంగా 'ఆశీర్వాద్ కా దియా', 'నమో సేవా గాథ', 'ఆంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి', 'సేవా జ్యోతి యాత్ర' వంటి పలు సేవా.. ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా అభియాన్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరుచిరాపల్లిలో మరికాసేపట్లో జరగనున్న రాష్ట్రవ్యాప్త కార్యశాలలో మంత్రి సత్యకుమార్ పాల్గొననున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కార్యక్రమాలపై ఈ కార్యశాలలో చర్చించి.. అభియాన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

# బీసీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం



**విజయవాడ, సెప్టెంబర్ 2 :** బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఏపీ మంత్రి సవిత ( వ్యాఖ్యానిం చారు. ఆయా హాస్టళ్లు, గురుకులాలు, వాటి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నా రు. విజయవాడలోని గుణదల బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో శానిటరీ కిట్లను మంత్రి సవిత (బుధవారం) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లిఖార్జున, ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినుల వినతి మేరకు గుణదల హాస్టల్‌లో గ్రంథాలయం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు.బీసీ హాస్టళ్లలో 1,200 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీవ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లకు రూ.6 కోట్ల విలువైన శానిటరీ కిట్లు అందజేస్తున్నామని చెప్పుకొచ్చార. ఒక్కో కిట్‌లో 11 రకాల వస్తువులు ఉంటాయని వివరిం చారు. ఇప్పటికే బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో దోమ తెరలు ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు.బీసీ విద్యార్థుల రక్షణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మెనూ సక్రమంగా అమలు చేసేలా 142 మంది కుక్‌లు, కమాటీలను నియమించామని తెలిపారు. ఇంటిని మైమరి పించేలా హాస్టళ్లు, గురుకులాల్లో వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. వచ్చే పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో ఈ ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని అన్నారు. బీసీ బిడ్డలకు విద్యా, వసతి మంత్రి సవిత పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలపై 'సర్' ప్రభావం చూపదు

**అమరావతి:** ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు అనేది నిరంతర ప్రక్రియ అని, ఈసీ నిర్వహించే సర్ ప్రక్రియ రాష్ట్రంలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు.ఈసీ చేపట్టిన సర్ ప్రక్రియ ముగిసి, తుది ఓటర్ల జాబితాను ప్రచురించాకే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేలా ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. 'సర్' ప్రక్రియ ముగిసే వరకు స్థానిక ఎన్నికలను వాయిదా వేయాలన్న వైఎస్సార్సీపీ కోరిక సరికాదని ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డుల వారీ ఓటర్ల జాబితాను ఇప్పటికే ప్రచురించారని, పోలింగ్ స్టేషన్లను నోటిఫై చేసే ప్రక్రియ పూర్తయ్యిందని, అలాగే ఓటర్ల జాబితా సవరణ అనేది నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఎన్నికలు జరపాలని దాఖలైన మరో పిల్ ధర్మాసనం వద్ద విచారణలో ఉన్నందున, ఈ పిటిషన్‌ను కూడా అక్కడికే పంపాలని ఏజీ కోరగా అందుకు అంగీకరించిన న్యాయమూర్తి ఈ పిటిషన్‌ను ధర్మాసనానికి బదిలీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు.జాబితా సవరణ నిరంతర ప్రక్రియ: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు, రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధం లేదని, ఓటర్ల జాబితాలో మార్పులు-చేర్పులు అనేది నిరంతర ప్రక్రియ అని అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు తెలిపారు.సిద్ధంగా ఉన్న జాబితాలు: గ్రామ పంచాయతీల వార్డుల వారీ ఓటర్ల జాబితాను ఇప్పటికే



ప్రచురించారని, పోలింగ్ స్టేషన్ల నోటిఫికేషన్ కూడా పూర్తయిందని ఏజీ పేర్కొన్నారు. అలాగే పట్టణ స్థానిక సంస్థల వార్డుల వారీ జాబితా ఈ నెల 3న ప్రచురితమయ్యే అవకాశం ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణలను సాకుగా చూపి ఎన్నికలను వాయిదా వేయడానికి వీల్లేదని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, నోటిఫికేషన్ సమయానికి అందుబాటులో ఉన్న ఓటర్ల జాబితాతోనే ఎన్నికలు నిర్వహిం చవచ్చని తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసే చివరి తేదీ వరకు ఓటర్ల జాబితాలో మార్పులకు వెసులుబాటు ఉంటుం దన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్‌లో: అక్టోబర్ మొదటి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉందని ఏజీ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికలను తక్షణమే నిర్వహించాలంటూ దాఖలైన పిల్ ఈ నెల 9న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు రాను న్న నేపథ్యంలో, వైఎస్సార్సీపీ దాఖలు చేసిన తాజా వ్యాజ్యాన్ని కూడా అదే ధర్మాసనానికి బదిలీ చేయాలని న్యాయ మూర్తి జస్టిస్ వి.సుజాత రిజిస్ట్రీని ఆదేశించారు.వైఎస్సా ర్సీపీ పిటిషన్, అభ్యర్థన: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ముగిసి, తుది జాబితా వచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఈసీ ఈ ఏడాది జులై 1ని అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల సవరణ చేపడుతుంటే, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాత్రం అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా 2026 జనవరి 1ని అర్హత తేదీగా తీసుకుని ఎన్నికలకు వెళ్తోందని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది ఎస్. శ్రీరామ్ కోర్టుకు వివరించారు.నకిలీ ఓట్ల తొలగింపు ప్రస్తావన: 'సర్' ప్రక్రియలో భాగంగా ముసాయిదా జాబితా నుంచి లక్షల సంఖ్యలో మరణించిన, నకిలీ, వలస వెళ్లిన వారి పేర్లను తొలగించారని, అక్టోబర్ 3 నాటికి ఈ ప్రక్రియ ముగిసి తుది ఓటర్ల జాబితా వస్తుందని పిటిషనర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్: ఎస్ఈసీ మాత్రం సెప్టెంబర్ 3 లోగా వార్డుల వారీ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని నోటిఫికేషన్ ఇచ్చిందని, కాబట్టి ఒకవేళ ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే నామినేషన్ల ప్రక్రియ ముగింపు తేదీ నాటి వరకైనా ఓటర్ల సవరణలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశించాలని కోరారు.

# ఇక ఉత్తరాంధ్రకు సాగునీటి కష్టాలు దూరం.. రైతుల కలను నిజం చేస్తున్నాం

**అమరావతి:**ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ ప్రభు త్వం రెక్కలు తొడుగుతోందని, ఇందులో భాగంగానే పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పుడు గోదావరి జలాలను అందిస్తున్నామని తెలిపారు.పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరా ంధ్ర రైతుల అభివృద్ధికి ఆరంభమని లోకేశ్ అభివర్ణించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి ఈ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు అందిస్తున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రతో పాటు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల రైతులకు



కూడా ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. మొత్తం 2.87 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుందని పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఇప్పటికే రైతులు సుమారు 500 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారని, అదే తరహాలో ఎడమ కాలువ ద్వారా కూడా ఉత్తరాంధ్ర రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి పోలవరం ఎడమ కాలువను అనుసంధానించే ప్రక్రియకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని లోకేశ్ వెల్లడించారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తీసుకురావడంతో పాటు, పాడిపంటలకు అవసరమైన సాగునీటిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. సమగ్రాభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధి అనే లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

# రైతులను అడ్డం పెట్టుకుని డ్రామాలు ఆడొద్దు



**శ్రీశైలం, సెప్టెంబర్ 2:** శ్రీశైలం జలాల కోసం వెలుగోడు రిజర్వాయర్ ముట్టడి పేరుతో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఆయన కొడుకు రవి కిషోర్ రెడ్డి నాటకాలు ఆడుతున్నారని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. ఎల్ నినో ప్రభావం వల్ల నీరు వచ్చే పరిస్థితి లేదని, అందువల్ల ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని ఆరు నెలల క్రితమే స్పష్టం చేశామని ఆయన పేర్కొన్నారు. కానీ వైసీపీ నాయకులు రైతులను అడ్డం పెట్టుకుని శ్రీశైలం జలాల కోసం పోరాటాలు చేయడం రైతులను తప్పుదోవ పట్టించడమే అవుతుందని ఆయన అన్నారు. తమ ఉనికిని కాపాడుకోవడం కోసం రైతులను అడ్డుపెట్టుకుని డ్రామాలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు.రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే వైసీపీ హయాంలో రైతుల సంక్షేమం కోసం ఏం చేశారో చెప్పాలని రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. శిల్పా చక్రపాణి రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నిసార్లు రైతులకు నీళ్లు ఇచ్చారో చెప్పాలని ఆయన నిలదీశారు. 'వైసీపీ ప్రభుత్వ హయాంలో కర్నూలులో నీటి సమస్యలను పరిష్కరించాలని అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ దగ్గరికి వెళ్తే మీరేం చేశారు.. పోలీసులతో రైతులను అడ్డగించలేదా..? ఆనాడు ఏం అయింది మీ చిత్తశుద్ధి?' అని ఎమ్మెల్యే నిలదీశారు.

# స్థానిక ఎన్నికల్లో ఉనికి కోసం గొడ్డలి పార్టీ ఆరాట పడుతోంది



**కర్నూలు, సెప్టెంబర్ 2 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కోసం గొడ్డలి పార్టీ ఆరాట పడుతోందని విమర్శించారు. వైసీపీ ఏ రోజు ప్రజల సమస్యలపై ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) కర్నూలు జిల్లాల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ముందస్తు ఆలోచనతో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు.జగన్ హయాంలోని ఐదేళ్లలో ప్రజా సంక్షేమం కోసం ఏమి చేశారో చెప్పే దమ్ము ఉందా అని బీసీ జనార్దన్ రెడ్డి నిలదీశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో పట్టిసీమను పూర్తి చేసి ఆదుకున్నారని తెలిపారు. పులివెందులకు కూడా నీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదని చెప్పుకొచ్చారు. 36 నీటి ప్రాధాన్య ప్రాజెక్టులకు నీరు ఇస్తున్నామని వెల్లడించారు. ఏపీలో డ్రిప్ ఇరిగేషన్ లేకుండా చేసింది జగన్ మోహన్ రెడ్డినే అని విమర్శించారు.వైసీపీ నేతలు దొంగ దీక్షలు, ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు. ప్రజలకు, రైతులకు ఏ విధంగా నీరు ఇవ్వాలో అధికారులతో తాము సమీక్షలు చేస్తున్నామని తెలిపారు. తలకిందులు చేసిన కూడా గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు.

# రాష్ట్రంలో సాగునీటి పండుగ.. చంద్రబాబు అపర భగీరథుడు

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్‌లో నదుల అనుసంధానం, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణతో నిజమైన భగీరథ ప్రయత్నం జరుగుతోందని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి కొనియాడారు. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రారంభించారని... పోలవరం కాలువను కూడా ప్రారంభించబోతున్నారని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ఘట్టాలతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని, గోదావరి-కృష్ణా నదుల అనుసంధానంతో ఏపీ సస్యశ్యామలం కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ప్రాజెక్ట్‌ల క్యాలెండర్‌ను విడుదల చేసిందని, అందులో కేటాయించిన 36 ప్రాజెక్టుల్లో ఏకంగా 14 ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతానికే చెందడం సీమ పట్ల చంద్రబాబుకు ఉన్న అంకితభావానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా



ప్రతిపక్ష వైసీపీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు కనీసం రూ.2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. కుప్పంకు నీళ్లిచ్చామని చెప్పి ట్యాంకర్లతో నీటిని తెచ్చి డ్రామాలు ఆడారని.. కానీ చంద్రబాబు మాత్రమే నిజంగా కుప్పంకు నీటిని తీసుకెళ్లారని గుర్తుచేశారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లకు గ్రీజ్ కూడా పూయలేని చేతకానితనంతో నాటి ప్రభుత్వం విపత్తును కొనితెచ్చిందని విమర్శించారు. టీబీ డ్యామ్ గేట్లను యుద్ధప్రాతిపదికన మార్చి నీటి నిల్వపై భరోసా కల్పించింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు.వైసీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణించిన పట్టాభి... వారు క్రెడిట్ చోరీ డిజార్డర్ తో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. రివర్స్ టెండరింగ్ పేరిట వేల కోట్లు దోచుకుని, పోలవరం డయాఫ్రమ్ వాల్ నిలిచిపోవడానికి జగనే కారణమని ఆరోపించారు. జగన్ హయాంలో 'జలయజ్ఞం' కాస్త 'ధనయజ్ఞం'గా మారిందని... అనుమతులు లేని రాయలసీమ లిఫ్ట్ పేరుతో మట్టి పనుల కింద వైసీపీ నేత పెద్దిరెడ్డికి రూ.1,000 కోట్లు దోచిపెట్టారని మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు కడుపుమంటతో అల్లాడిపోతున్నారని అన్నారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.